# అట్టడుగు వర్గాల అభివృద్ధే లక్ష్యం

కేంద్ర ప్రభుత్వ పథకాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి

● సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు

దహెగాం, డిసెంబర్ 19: సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కేంద్రం ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. మండలంలోని కోత్మీర్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పోస్టర్ల ఆవిష్కరణ, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన, తదితర పథకాల గురించి వివరించారు. సిర్పూర్ నియోజకవర్గంలో 1000 మందికి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, సర్పంచ్ తరున్నం సుల్తానా, సింగిల్ విండో చైర్మన్ కొండ్ర తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, బ్యాంక్ మేనేజర్ నవీన్‌కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ దుండ్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### వాంకిడిలో యాత్ర..

వాంకిడి, డిసెంబర్ 19: మండలంలోని ఖమాన, సరాండి గ్రామా ల్లో వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య విస్తరణాధికారి రవిదాస్,బ్యాంక్ మేనేజర్ నందకృష్ణ, ఏఈ వో మానస, పంచాయతీ కార్యదర్శి పోషం పాల్గొన్నారు. కేంద్ర ప్ర భుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఏఎన్ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆరోగ్య కేంద్రాలపై సమీక్ష

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, డిసెంబర్ 19: కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లాగౌడ్ తోట సీహెచ్ ప్రభుత్వ దవాఖానలో మంగళవారం సిర్పూర్ ఎమ్మెల్యే డా.హరీశ్ బాబు ప్రభుత్వ వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బందితో సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో తుకారాం, స్థానిక వైద్యులు ప్రభుత్వ దవాఖాల్లో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నవించారు, ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. తుకారం, జిల్లా ఆసుపత్రి సూపరిటెండెంట్ డా.చెన్నకేశవరావు, డా.శ్రీధర్ బాబు, ప్రీడీ డీఎంహెచ్‌వో సునీల్ రావు, సీతారాం, వివిధ పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రవీంద్రనగర్-1లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ మాంతయ్య, ప్రజా ప్రతినిధులు

# కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీసీఎంఎస్ చైర్మన్ మాంతయ్య

చింతలమానేపల్లి , డిసెంబర్ 19: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ కొమురం మాంతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు రవీంద్రనగర్-1 గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. ఏ గ్రేడ్ రకం రూ. 2203, సాధారణ రకం రూ. 2183 చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ డుబ్బుల శ్రీదేవి, ఈ సీవో రాజేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తొంబిరె మారుతి, డైరెక్టర్లు డుబ్బుల మహేశ్ రామయ్య, నాగపురి మహేశ్, వైస్ ఎంపీపీ మనోజిత్, ఏవో రామకృష్ణ, ఏఈవోలు విజయ్, కృపామణి, శ్రీలత, హెబ్జిబా, శ్రీనివాస్, సెంటర్ ఇన్‌చార్జి అమీర్ హుస్సేన్, నాయకులు డుబ్బుల వెంకయ్య, ఎల్ముల్లె మల్లయ్య, నవీన్, సుధాకర్, డుబ్బుల శంకర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాచమార్గం

● సిర్పూర్(టీ) జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయమ్ ఉల్లం

మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ అజయమ్ ఉల్లం

సిర్పూర్(టి), డిసెంబర్ 19 : లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి రాజీమార్గమే రాచమార్గమని సిర్పూర్(టీ) జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయమ్ ఉల్లం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో మంగళవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ప్రత్యేక స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీ మార్గంతోనే కేసులను పరిష్కరించుకునేలా న్యాయవాదులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షు డు కిషోర్‌కుమార్, న్యాయవాదులు రాయిస్ అహ్మ ద్, కళ్యాణ్, శ్రీనివాస్, సతీశ్, దయరాజ్ సింగ్, శంకర్ పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

## అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర

సిర్పూర్(టీ), డిసెంబర్ 19 : అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర అయోధ్య రామ మందిరంలో ప్రాణప్రతిష్ఠ పూజిత అక్షింతలకు సిర్పూర్(టీ)లో మంగళవారం మండలంలోని భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని సమ్మక్క, సారక్క గద్దెల నుంచి బస్టాండ్ మీదుగా అయోధ్య అక్షింతలతో డౌనల్ ప్రాంతం వరకు భక్తులు భారీ శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రకు మండలంలోని మహిళలు, యువకులు మంగళహారతులతో, నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. మండలంలోని హిందూ భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## షెడ్డును సద్వినియోగం చేసుకోవాలి

కెరమెరి, డిసెంబర్ 19: గ్రామంలో నిర్మించిన షెడ్డును ప్రజలు సద్వినియోగం చేయాలని ఎంపీపీ పెందోర్ మోతీరాం అన్నారు. మంగళవారం కొలాంఝరిలో షెడ్ ఫ్లోరింగ్ పనులను ఝరి సర్పంచ్ కుమ్రం నానేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేటా నిర్వహించే దండారీ వేడుకలతో పాటు ఇతర పనులకు వాడుకోవాలన్నారు. గ్రామంలో నిర్వహించే సభలు, గ్రామ సామాజిక కార్యకలాపాలు, ఇతర వేడుకలకు ఈ షెడ్లతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. గ్రామస్తులు ఉన్నారు.

## ఏజెన్సీని వణికిస్తున్న చలి

బెజ్జూర్: మంట కాగుతున్న స్థానికులు

బెజ్జూర్, వాంకిడి మండలాల్లో చలి రోజురోజుకూ పెరు గుతున్నది. ఈదురుగాలుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఉదయం 10 గంటలు దాటినా చలి తీవ్రత తగ్గడం లేదు. జనాలు దుప్పట్లు కప్పుకొ నిదే ఇంటి నుంచి బయటకు రావడం లేదు. ఇక ఉదయం, సాయంత్రం చలి మంటలు కాగుతూ ఉపశమనం పొందుతున్నారు. రానున్న రోజుల్లో చలి మ రింత పెరిగే అవకాశం ఉండడంతో భయాందోళనకు లోనవుతున్నారు. సాయంత్రం 4గంటల నుంచి ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా తగ్గుతూ తెల్లవారుజామున 4గంటల వరకు అత్యల్ప స్థాయికి చేరు కుంటున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. వీలైతే ప్రయాణాలు తగ్గిం చుకోవాలని, వేడివేడి ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు.

-బెజ్జూర్/వాంకిడి, డిసెంబర్ 19:

## ఖమానలో పశువైద్య శిబిరం

వాంకిడి, డిసెంబర్19: మండలంలోని ఖమాన గ్రామంలో సర్పంచ్ పెం దోర్ పవన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల పశువైద్యాధికారి డా.శివప్రసాద్ పాడి పశువులకు ఆరోగ్య గర్భకోశ వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేశ్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ రమేశ్, గోపాల మిత్ర సభ్యులు లాలాజీ, బస్కర్, పాల మిత్ర సభ్యులు సుమన్, సంజయ్ గ్రామస్తులు వినేశ్, పోచయ్య, శంకర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు దీపాలంకరణ పోటీలు

రెబ్బెన, డిసెంబర్ 19: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో ఉన్న శ్రీ భీమన్న క్రీడామైదానంలో ఈ నెల 23 నుంచి సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా 20,21 తేదీల్లో దీపాలంకరణ పోటీలు నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. 20వ తేదీన మాదారం టౌన్‌షిప్‌లోని డిస్పెన్సరీ, 21వ తేదీన గోలేటి టౌన్‌షిప్‌లోని శ్రీ భీమన్న క్రీడా మైదానం వద్ద దీపాలంకరణ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ హాజరవ్వాలని సూచించారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాటం

రెబ్బెన, డిసెంబర్ 19: సింగరేణి కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అనేక హక్కులు సాధించి పెట్టిన ఘనత ఏఐటీయూసీదేనని ఆ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీర భద్రయ్య అన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్‌పీలో మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ సంఘాలకు బుద్ధి చెప్పి కార్మికుల పక్షాన పోరాటం చేసే ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, సీహెచ్‌పీ పిట్ కార్యదర్శి ఎంబడి రామయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కిరణ్‌బాబు, మీస చంద్రశేఖర్, సముద్రాల అనంద్, డీ రామయ్య, పిట్ కార్యదర్శులు రఘునాథ్‌రెడ్డి, మారం శ్రీనివాస్, కందుల మల్లేశ్, నాయకులు జహీర్, ముద్దసాని వెంకటేశం, శ్రీనివాస్, చంద్రయ్య, శ్రీను, తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

కెరమెరి, డిసెంబర్ 19: మండలంలోని బారేమోడి గ్రామానికి చెందిన సెండే గణేశ్ ద్విచక్ర వాహనంపై మంగళవారం ఇంటి నుంచి ఝరి వైపు వస్తుండగా, కొలాం ఝరి రోడ్డు వద్ద అదుపు తప్పి పడిపోయాడు. దీంతో ముఖంతో పాటు కాళ్లు, చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎంపీపీ పెందోర్ మోతీరాం ఘటనా స్థలానికి చేరుకొని యువకుడిని కెరమెరి దవాఖానకు తరలించారు. సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కుమ్రం నానేశ్వర్, తదితరులున్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

కాగజ్‌నగర్, డిసెంబర్ 19: కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు మున్సిపల్ కార్మికులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, బకాయిపడ్డ ఈఎస్ఐ, పీఎఫ్ వెంటనే చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం గతంలో ధర్నా చేస్తే జూన్ మాసం వరకు సమస్య పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పటి వరకూ పరిష్కరించలేదన్నారు. వెంటనే పరిష్కరించకుంటే మరోసారి నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు శంకర్, సంజీవ్, కార్మికులు ఉన్నారు

మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు, అసోసియేషన్ నాయకులు

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలి

రెబ్బెన, డిసెంబర్ 19: రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎస్.తిరుపతి, సింగరేణి హైస్కూల్ హెచ్ఎం రవితేజ విద్యార్థులకు సూచించారు. హైద్రాబాద్‌లోని హెచ్ఏఎల్ గ్రౌండ్‌లో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు జరిగే 69వ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెబ్బెన మండలం గోలేటిటౌన్‌షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ ప్రొబబుల్స్ ఎంపిక పోటీలు పురుషులు, మహిళలకు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ప్రొబబుల్స్ లో ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు శిక్షణ శిబిరం సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షార్ప్ స్టార్ బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు వంగ మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, పీఈటీలు భాస్కర్, స్వరూప, జాతీయ స్థాయి రెఫరీ మల్లేశ్, సీనియర్ క్రీడాకారుడు నరేశ్, తదితరులున్నారు.

## ఎన్నికలు యథావిధిగా కొనసాగించాలి

● టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్ రావు

రెబ్బెన, డిసెంబర్ 19: సింగరేణిలో కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న టీబీజీకేఎస్ యూనియన్‌ను కార్మికలోకం గెలిపించాలని ఆ యూనియన్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని ఏజెంట్ కార్యాలయం, గోలేటి 1ఇంక్లైన్ గని, ఎంవీటీసీ, మాదారంటౌన్‌షిప్ లోని సివిల్ డిపార్టుమెంట్, డిస్పెన్సరీ లలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ సర్కారు వారసత్వ ఉద్యోగాలు అమలు చేయడంతో పాటు లాభాల వాటా 32 శాతం పెంచి ఇవ్వడం, వడ్డీలేని రుణం, క్వార్టర్లలో ఏసీల ఏర్పాటు తో పాటు అనేక పథకాలు, హక్కులు కార్మికులకు దక్కాయని గుర్తు చేశారు. జాతీయ కార్మిక సంఘాల మాటలు నమ్మి కార్మికులు మోసపోవద్దని, 27న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సింగరేణిలో జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు వాయిదా వేయకుండా, 27వ తేదీనే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగెం ప్రకాశ్‌రావు, కార్పొరేట్ చర్చల ప్రతినిధి మంగీలాల్, ఏరియా అసిస్టెంట్ కార్యదర్శి గణపతి, శ్రీనివాస్, కమిటీ సభ్యురాలు కల్పన, నాయకులు రాజేశం, ఓరం కిరణ్, తదితరులున్నారు.

మాట్లాడుతున్న మల్రాజుశ్రీనివాస్ రావు

తాండూర్, డిసెంబర్ 19 : సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడేది తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంతోనే సాధ్యమని, ఎన్నికల్లో ఆదరించాలని ఆ సంఘం బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మాదారం డిస్పెన్సరీ తోపాటు సివిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లలో ఆయన కార్మికులతో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో వారసత్వ ఉద్యోగాలు, వడ్డీ లేకుండా ఇంటి రుణం కార్మిక క్వార్టర్లలో ఏసీలకు అనుమతితో పాటు కార్మికుల సంక్షేమానికి ఎన్నో పథకాలను తీసుకురావడంతో పాటు సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. జాతీయ కార్మిక సంఘాల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ఈ ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి టీబీజీకేఎస్‌ను భారీ మెజార్టితో గెలిపించాలని కోరారు. సింగరేణి ఎన్నికలను వాయిదా వేయవద్దని, ఈ నెల 27న నిర్వహించాలని టీబీజీకేఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగెం ప్రకాశ్ రావు, కార్పొరేట్ చర్చల ప్రతినిధి ధరావత్ మంగీలాల్, జీఎం కమిటీ సభ్యులు కోగిలాల రవీందర్, ఏరియా అసిస్టెంట్ కార్యదర్శి కుమార స్వామి, మాదారం డిస్పెన్సరీ ఇన్‌చార్జి ప్రశాంత్, అబ్బాపూర్ ఓపెన్ కాస్ట్ పిట్ కార్యదర్శి బూర శ్రీనివాస్, ఓరం కిరణ్, సివిల్ డిపార్ట్మెంట్ పిట్ కార్యదర్శి గుజ్జా శ్రీనివాస్, శివానంద చారి తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌కు ఢీకొని ఒకరి మృతి

శ్రీరాంపూర్, డిసెంబర్ 19 : శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఆఫీస్ సమీప జాతీయ రహదారి రింగ్ రోడ్డుపై మోటార్ సైకిల్‌తో అదుపు తప్పిన ప్రమాదంలో పర్సెక్కి యాదవరావు (45) అక్కడికక్కడే మృతి చెందగా, అతడి భార్య సుజాతకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం..గోదావరిఖని వకీల్‌పల్లె గనిలో పనిచేస్తున్న యాదవరావు 8ఇంక్లైన్ కాలనీ నుంచి తన మోటార్ సైకిల్‌పై భార్యతో కలిసి వస్తుండగా శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ రింగ్‌రోడ్డుపై అదుపు తప్పి అటుగా ఉన్న సైడ్ డివైడర్‌ను ఢీకొన్నారు. దీంతో యాదవరావు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్‌పై వెనక కూర్చున్న భార్య సుజాతకు తీవ్రగా యాలయ్యాయని తెలిపారు. యాదవరావు తిర్యాణి మండలం బోదర గ్రామ నివాసి కా గా వకీల్‌పల్లి గనిలో పని చేస్తున్నారు. ఈ మే రకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గోడను ఢీకొని లారీ డ్రైవర్ మృతి

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 19: చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలో లారీ అదుపుతప్పి లారీ డ్రైవర్ సుబ్బారావు (48)మృతి చెందాడు. కొమ్మెర గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంచిర్యాల నుంచి ధాన్యాన్ని ఇందారంలోని మిల్లుకు తరలించేందుకు మంగళవారం కొమ్మెరలోని కొనుగోలు కేంద్రానికి వస్తుండగా లారీ అదుపుతప్పి గోడను ఢీకొని లారీ డ్రైవర్ సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్ తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం డ్రైవర్ మృతదేహాన్ని చెన్నూర్ లోని సర్కార్ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వాసుదేవరావు తెలిపారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

● శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

● ప్రగతి స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, డిసెంబర్ 19 : సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్థానికులు విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి కోరారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో అధికారులు చేపడుతున్న ఏర్పాట్లను జీఎం పరిశీలించారు. ఏర్పాట్లపై సివిల్ డీవైజీఎం ఆనంద్‌కుమార్ వివరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ నెల 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేడుకల్లో భాగంగా ప్రగతి స్టేడియంలో ఫుడ్ స్టాళ్లు, సూపర్ బజార్ స్టాల్, ఎంవీటీసీ, రెస్క్యూ, వైద్యారోగ్య శాఖ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి కార్మికుడూ, వారి కుటుంబ సభ్యులు ఆవిర్భావ దినోత్స వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం రుఘుకుమార్ డీవైజీఎంలు అరవిందరావు, ఎస్ఈ మల్లయ్య, శ్రీరాములు, సీనియర్ పీవో కాంతారావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ చాట్ల అశోక్, కోఆర్డినేటర్ తోట సురేశ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 19: వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను రైతులు పాటిస్తే పంటలలో మంచి దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత అన్నారు. ఆస్నాద్ గ్రామంలోని రైతు వేదికలో రైతులు ఈ ఏడాది సాగు చేస్తున్న పంటల వివరాలను ఏఈవో సాగర్ నమోదు చేసుకున్నారు. రైతులు ఎన్ని రకాలలో ఎం పంటలను సాగు చేస్తున్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూరగాయల తోటలను ఆయన పరిశీలించారు. జాగ్రత్తలను వివరించారు. సేంద్రియ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలను, ఆయిల్ ఫామ్ ఇతర పంటల సాగుపై రైతులకు వివరించారు. నానో యూరియా, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని, రసాయన ఎరువులతో భూసారం దెబ్బ తింటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 19: వరల్డ్ స్కిల్ కాంపిటీషన్స్ -2024లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 20వ తేదీ తుది గడువని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు స్కిల్ ఇండియా డిజిటల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో జిల్లా, రాష్ట్ర, ప్రీ నేషనల్, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ఐటీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్, క్లౌడ్ కంప్యూటరింగ్, బేకరి, తదితర 50కి పైగా పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిభ, ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 8919351739 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## నేడు డబ్ల్యూపీఎస్‌జీఏ వార్షికోత్సవం

శ్రీరాంపూర్, డిసెంబర్ 19 : శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీ స్టేడియం సీఈఆర్ క్లబ్‌లో బుధవారం సాయంత్రం 4.30 గంటలకు శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపీఎస్‌జీఏ) 2023-2024 వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు డీవైజీఎం (పర్సనల్) అరవిందరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వార్షికోత్సవానికి జీఎం సంజీవరెడ్డి హాజరవుతారని తెలిపారు. వార్షిక క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.